విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



3270 ఎకరాల చుక్కల భూములు నిషేధిత జాబితా నుండి తొలగింపు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కు సంబంధించి సుమారు 43270 ఎకరాల చుక్కల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించామని కలెక్టర్ హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల 18 వేలమంది రైతులకు లబ్ధి చేకూరనుందని ఆయన తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.163 ను విడుదల చేసిందని కలెక్టర్ తెలిపారు.

సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విజయవాడలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా మూడు అంశాలపై చంద్రశేఖర్ రెడ్డి చర్చించారు. ఇంటర్మీడియట్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు 12 నెలల వేతనం ఇవ్వాలని, వారి కాంట్రాక్ట్ ను రెన్యువల్ చేయాలని కోరారు. ఈ విషయం పై సజ్జల రామకృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. విక్రమసింహపురి యూనివర్సిటీ, ఎస్వి యూనివర్సిటీ, ద్రవిడన్ యూనివర్సిటీలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల సంబంధించి 110 జీ ఓ అమలుకు సంబంధించి కొంత జాప్యం జరుగుతుందని.. వెంటనే అమలు జరిగేలా చూసి110 జీ ఓ ప్రకారం వేతనాలు, డిజిగ్నేషన్ మార్పు అన్నిటిలో జరగాలని కోరాగా దానికి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని రామకృష్ణా రెడ్డి తెలిపారు. ఇటీవల జరిగిన 98 డీఎస్సీలో మిగిలిన సుమారు 2000 మందికి కూడా అవకాశం ఇవ్వాలని కోరగా వారిని కేజీబీవి, మోడల్ స్కూల్స్, గురుకులాల్లో ఉన్న ఖాళీల్లో భర్తీ చేస్తామని తెలిపారు.

బ్రహ్మోత్సవాలలో అన్నదానం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన బ్రహ్మోత్సవాలు ఈనెల 1 వతేది నుండి 7 వ తేది వరకు జరిగే బ్ర హ్మోత్స వాలలో 4 వతేది గురువారం పెనుశిలలక్ష్మీ నర సింహస్వామి జ యం తి రోజు వచ్చే భక్తులకు 5 వేల మందికి, 5వ తేది శు క్రవారం కళ్యాణం రోజు 5 వేల మంది భక్తులకు రెండు రోజులు రాపూ రు మండల స్థానికులు సుదీర్ఘ రాజకీయ కుటుంబ సభ్యులు, ప్రముఖులు సీనియర్ వైసీపీ నాయకులు, మాజీ ఎఎంసి చైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి స్వంత నిధులతో తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి పర్యవేక్షణలో అన్నదానంను పాపకన్ను మధుసూధనరెడ్డి నిర్వహిస్తూ న్నారు. బ్రహ్మోత్సవాలు మొదలై నప్పటి నుండి బ్రహ్మోత్సవాలు చివరి వరకు వచ్చిన భక్తులకు దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్ర కూడా పాపకన్ను మధుసూధన్ రెడ్డి అందిస్తున్నారు.

రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-లింగసము ద్రం : కందుకూరు నియో జ కవర్గం టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు పుట్టిన రోజు వేడుకలు లింగసముద్రం మండల టిడిపి కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి అంగులూరి కొండయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లూరి ముసలయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, మండల ఉపాధ్యక్షులు నారి బోయిన నారాయణ, గాలంకి ప్రసాదు, అడపా నరసయ్య, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, బోడి సురేష్, నాగిరెడ్డి, చిరు మామిళ్ల బ్రహ్మయ్య, గోగుల మోహన్రావు, చిరు తోటి బాలకోటయ్య, పూరిమిట్ల బ్రహ్మయ్య, పులి వెంకటేశ్వర్లు, అర్ధాకుల పెద్ద సత్యం, గూడలబాబులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్త శుద్ధితో నేషనల్ హైవే పూర్తి చేశాం..

-సీఎం, కేంద్ర మంత్రి గడ్కరికి మంత్రి ధన్యవాదాలు

విశాలాంధ్ర- మనుబోలు: రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం మనుబోలు గూడూరు మధ్య నేషనల్ హైవే లో వరదలకు దెబ్బతిన్న రోడ్లను చిత్తశుద్ధితో పూర్తి చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కేంద్ర మంత్రి గడ్కరికి రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మనుబోలుకు దక్షిణంగా బద్దెవోలు రోడ్డు వద్దకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విచ్చేసి ఇటీవల పూర్తయిన ఆరు లైన్ల రోడ్లను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. 2015 లో చెన్నై కలకత్తా నేషనల్ హైవే టిడిపి ప్రభుత్వ హయాంలో వరదలకు కొట్టుకు పోయిందన్నారు. అప్పుడు టిడిపి అధికారంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న ఇక్కడ హైవే పునర్నిర్మాణం గురించి పట్టించుకోలేదని విమర్శించారు. జిల్లా ప్రజా పరిషత్. అభివృద్ధి మండలి సమావేశాల్లో సైతం ఇక్కడ రోడ్ల దుస్థితి గురించి పట్టించుకున్న దాఖలా లేదని విమర్శించారు. జిల్లాల వైసీపీకి అధిక సీట్లు వచ్చాయని ద్వేషం తో ఇక్కడ రోడ్ల పైన చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టలేదని ఆరోపిం చారు. కేంద్రంలో అప్పుడు భాగస్వామిగా ఉన్న టీడీపీ కేంద్ర మంత్రు లుగా ఉన్న నేషనల్ హైవేపై నిర్లక్ష్యం వహించారని గోవర్ధన్ రెడ్డి విమర్శిం చారు. తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పుడు ప్రతిపక్షంలో ఉండి ఈ మార్గ మీదుగా వెళుతూ ఇక్కడ తెగిన వంతెనలు ధ్వంసం మయిన రోడ్లను పరిశీలిం చారని గోవర్ధన్ రెడ్డి చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇక్కడ రోడ్లు గురించి స్పందించి ఈ రోడ్ల పునర్నిర్మాణానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి తెలిపారు. కోవిడ్ నేపథ్యంలో రెండేళ్లు ఆలస్యమైనప్పటికీ శాశ్వత ప్రాతిపదికన రూ.30కోట్ల తో ఇక్కడ వంతెనలు ఆరు లైన్ల రోడ్డు పూర్తి చేసినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అన్ని రంగాలపైన దృష్టి పెడుతుందానేందుకు ఈ రోడ్లు నిర్మాణమే ఉదాహరణని గోవర్ధన్ రెడ్డి చెప్పకొచ్చారు. అప్పటి టిడిపి ప్రభుత్వం అప్పటి టిడిపి నాయకులు కాసులకు కక్కుర్తి పడ్డారే తప్ప ప్రయాణికులు. ప్రజల సౌకర్యాన్ని నిర్లక్ష్యం చేశారని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. కాకానిగోవర్ధన్ రెడ్డి ఇక్కడకు చేరుకోగానే నేషనల్ హైవే డిప్యూటీ మేనేజర్ సుధా శ్యామ్ కుమార్. కన్సల్టెంట్ టీం లీడర్ డబ్ల్యు ప్రకాష్ రావు పుష్ప గుచ్చమిచ్చి స్వాగతం పలికారు. మంత్రి వెంట ఎంపీపీ గుండాల వజ్రమ్మ డిప్యూటీ తహశీల్దార్ బాల కోటమ్మ, డిడి సధారావు, వైసీపీ మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్ రెడ్డి, నెట్ కాఫ్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు చిట్టమూరు అజయ్ కుమార్, రెడ్డి, వైసీపీ నాయకులు గుండాల ఆది నారాయణ, నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, కొండూరు జనార్ధన్ రెడ్డి, వెందోటి భాస్కర్ రెడ్డి, చిట్టమూరు రాజశేఖర్ రెడ్డి, ఆవుల మనోహర్ రెడ్డి దువ్వూరు సుధాకర్ రెడ్డి, ముస్లిం మైనార్టీ సంఘ మండల అధ్యక్షులు మెడికల్ షాప్ అసోసియేషన్ కార్యదర్శి, ఎస్. డి.రఫీ, చల్లారవీంద్ర, వైసీపీ అధికార ప్రతినిధి దాసరి మహేంద్ర వర్మ, సోషల్ మీడియా ఇంచార్జ్ గుంజి రమేష్, సర్పంచులు సన్నారెడ్డి జానకిరామిరెడ్డి, కట్టువపల్లిచెముడు గుంట ఏడుకొండలు, కాగితాల పూరు, జట్ల కొండూరు గుమ్మా రవి, ఉప సర్పంచ్ ఆవుల తులసీరామ్ యాదవ్, అశోక్ రెడ్డి పోచారెడ్డి, ప్రదీపు, వీఆర్వో సిద్ధవరపు నాగార్జున రెడ్డి, సీఐ సంగమేశ్వర రావు ఎస్సై ముత్యాలరావు పాల్గొన్నారు.

హెటెరో లాబ్స్ కు 15 మంది ఎంపిక

విశాలాంధ్ర - కావలి: స్థానిక కో- ఆపరేటివ్ కాలనీ లోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల లో గురువారం నిర్వహించిన హెటె రో లాబ్స్ క్యాంపస్ ప్లేస్ మెం ట్స్ లో 15 మంది ఎమ్మె స్సార్ విద్యార్థులు ఎంపిక య్యారు. జూనియర్ కెమిస్ట్, జూనియర్ ఆపరేటర్, జూనియర్ ఆఫీసర్, క్వాలి టేటివ్ అస్సూరెన్సు, క్వాలిటేటివ్ కంట్రోల్ డిపార్ట్మెంట్ లలో పోస్టులకు హెటెరో లాబ్స్ కంపెనీ ప్రతినిధులు ఈ ఎంపికలు నిర్వహించారు. 100 మంది విద్యార్థులు ఈ ఎంపికలకు హాజరుకాగా రాత పరీక్ష, హెచ్ఆర్ రౌండ్ నిర్వహించి చివరగా 15 మంది ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి వార్షిక వేతనం రూ.2.68 లక్షలుగా ఉంటుందని, ఎంపికైన విద్యార్థులు హైదరాబాద్ లోని ఏపిఐ మాన్యుఫాక్చరింగ్ యూనిట్స్ లో పని చేస్తారని కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను కంపెనీ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెటెరో లాబ్స్ హెచ్ఆర్ సీమోను, అధ్యాపకులు మొహమ్మద్ హుస్సేన్, మౌనిక, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

సండే మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కారల్ మార్బ్ 205 వ జయంతి సందర్భంగా సండే మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 5 వ తేది శుక్రవారం ఉదయం 10 గం కు రక్త దాన శిబిరం నిర్వహించనున్నారు. గాంధీ బొమ్మ దగ్గర, సండే మార్కెట్ కమిటీ హాల్ లో జరగనున్న ఈ శిబిరంలో సండే మార్కెట్ సభ్యులు, బయటి మిత్రులు పాల్గొని రక్తం దానం అందించి విజయవంతం చేయాలని సండే మార్కెట్ కమిటీ, నెల్లూరు పట్టణ రోడ్ మార్జిన్ వ్యాపారుల సంక్షేమ సంఘం కార్యదర్శి సెంథిల్ కుమార్ కోరారు.

స్పాస్టిక్ పిల్లల వినియోగార్థం ట్రెడ్మిల్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూ రు జిల్లా శాఖ నిర్వ హిస్తున్న యం.ఎస్. ఆర్. స్పాస్టిక్ సెంటర్ కు పి.ఎస్.ఆర్. అధినేత లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూ రు సెక్రటరీ పేర్ల సీత రామాంజనేయులు తన రెండవ కుమార్తె లేట్ ప్రియాంక 25వ జన్మ దినాన్ని పురస్కరించుకొని స్పాస్టిక్ పిల్లలు, తల్లి దండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. స్పాస్టిక్ పిల్లల విని యోగార్థం ట్రెడ్మిల్ కొనుగోలు కోసం 25 వేల రూపాయలను స్పాస్టిక్ సెంటర్ ప్రిన్సిపాల్ పి.గురునాథరావ్ రెడ్ క్రాస్ జిల్లా సెక్రటరీ పి.మస్తాన య్యకి అందచేశారు. లోగడ యూనిఫారంల కోసం 1లక్ష బెంచీలు, కుర్చీల కోసం 2 లక్షలు రూపాయలలను అందించి అనేక మంది దాతల ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రాము చేస్తున్న సేవలను కొనియాడుతూ మరెన్నో సహాయ సహకారాలు అందించ నున్నట్లు తెలిపారు. రెడ్ క్రాస్ సెక్రటరీ మస్తానయ్య రాము ఉదారతను కొనియాడి రెడ్ క్రాస్‌లో ఒక ఉన్నతమైన భావాలు కలిగి సేవాతత్ప రతను స్పాస్టిక్ పిల్లలకు అందించడం వర్ణనాతీతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం స్టేట్ మాజీ సెక్రటరీ కుమార్ బాలసుబ్రహ్మణ్యం, మధుసూదన్, ఆంజనేయులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

పభుత్వ ఆసుపత్రిలో ఎక్కువ కాన్పులు జరిగేలా చూడాలి: డిఎంఅండ్‌హెచ్‌వో

విశాలాంధ్ర - కావలి : ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువ కాన్పులు జరిగేట ట్టు చూడా లని డిఎంహెచ్‌వోపెంచ ల య్య వైద్య సిబ్బం దికి సూచిం చారు. కావలి డివిజన్ వైద్యా ధి కారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం ల సమావేశం వైద్య ఆరోగ్య శాఖ కావలి డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ బ్రిజిత ఆధ్వర్యంలో గురువారం జవహర్ భారతీ డిగ్రీ కాలేజ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎంహెచ్ వో పెంచలయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశాఖ గర్భవతులకు ఎలాంటి సేవలు అందించాలో తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు ఎక్కువగా జరిగేటట్టు చూడాలన్నారు. ప్రజల వద్దకు ఏఎన్ఎం లు వెళ్లి నూతనంగా ప్రారంభించిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ సర్వీసులు ఏ విధంగా ఉపయోగపడతాయి? చిన్న పిల్లలకు ఇచ్చు వాక్సినేషన్ ఆవశ్యకత తెలపాలన్నారు. విధుల పట్ల ఏఎన్ఎంలు సూపరు వైజర్లు అంకితభావంతో పనిచేసి క్రింది స్థాయిలో ఉన్నటువంటి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిసిఓ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ దయాకర్, డిపిఎమ్ఓ హరిచంద్ర గౌడ్, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కు ఎమ్మెల్యే ఆనం అభినందన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ నూతన కార్యదర్శి గా ఎన్నికైన కె గురు ప్రసాద్ సహాయ కార్యదర్శి గా ఎన్నికైన గాదం వాసు నేడు నెల్లూరు లోని ఆనం నివాసం వద్ద మాజీ మంత్రి, వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామ నారాయణ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి తమ ఎంపిక కోసం వారి మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డి వారిని అభినందించి నెల్లూరు జిల్లా యువతను క్రీడల పట్ల మరింతగా ప్రోత్సాహం అందించి క్రీడా కారులకు అన్ని విధాలా చేయూత ఉండేలా కృషి చేయాలని ఆనం సూచించారు.

అదుపు తప్పి అటో బోల్తా

ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలో జరు గుతున్న బ్రహ్మోత్సవాలకు రాజంపేట నుండి ఆటోలో వస్తుండగా గోనుపల్లి వద్ద అటో అదుపు తప్పి బోల్తా పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న పార్వత మ్మ(40) ఎడమ చేయి ఫ్రాక్షర్ అయింది. డ్రైవర్ కు స్వ ల్ప గాయాలు కావడంతో 108 లో రాపూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ సాధనకోసం పోరుబాట

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ సాధన కోసం పోరు బాట కార్యా చరణపై నెల్లూరు రూరల్ నియో జక వర్గంలోని ముఖ్యనేతలతో రూర ల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమావేశమయ్యారు. క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ సాధన కోసం ఈనెల 8వ తేదీన ఉదయం 11 గంటలకు రూరల్ ఎమ్మెల్యే కార్యా లయంలో క్రిస్టియన్ పాస్టర్లు నేతలతో ప్రత్యేక ఆత్మీయ సమావేశం నిర్వహించి, ముఖ్యమంత్రి కార్యాల యానికి, జిల్లా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి వాట్సాప్, టెక్స్ట్ మెసేజులు, పోస్టు కార్డుల ద్వారా విజ్ఞాపనలు అందిం చాలని నిర్ణయించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.8వ తేదీ నుంచి 10 రోజులపాటు నెల్లూరు రూరల్ నగర నియోజకవర్గాలలో ఉన్న అన్ని చర్చీలు తిరిగి, క్రిస్టియ న్ సోదరులను ఈ పోరాటంలో భాగస్వామ్యం చేయాలని నిర్ణయించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.18వ తేదీపైన ఒక రోజు నగర, రూరల్ నియోజక వర్గాలలోని ప్రతి చర్చి నుంచి ఒక్కొక్క ఇటుక రాయిని తెప్పించి, గాంధీ నగర్లో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటా యించిన స్థలంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్కి నిధుల విడుదలకోసం నిరసన తెలపాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిర్ణయిం చారు. క్రిస్టియన్ కమ్యూనిటి హాల్ సాధనకోసం సాగే పోరుబాటలో నేతలు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో నగర మేయర్ పోట్లూరి స్రవంతి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

జగద్గురు ఆది శంకర సంస్మరణోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆధ్యాత్మిక ఉపన్యాస కార్యసరళి ముఖ్య అతిథిగా విచ్చేసిన విరువూరు శుకమహర్షి ఆశ్రమా ధిపతులు మార్కండేయా నందగిరి స్వామి వారు చేసిన అనుగ్రహ భాషణం లో శంకరాచార్య జీవిత చరిత్ర ను ప్రస్తావిస్తూ ఆత్మ అనాత్మ లను గురించి, ప్రపంచీకరణ గురించి వివరించారు. శంకరుల ఆత్మ బోధ లో తెలిపినట్లు గా మానవులు ద్విపాదజంతువులు, చతుష్పాద జంతువులలో లేని జ్ఞానబుద్ధి మనకు వున్నందున సంసార జీవితం లో లౌకికంగా వున్నా ఆధ్యాత్మిక పరంగా సగుణోపాసన, తదుపరి నిర్గుణోపాసన తో సాధన చేసి తన లోని ఆత్మ ను గుర్తించి తామరాకు మీద నీటి బిందువులు గా జీవితం గడిపి జీవన్ముక్తి పొందమని సందేశం ఇచ్చి అందరికీ శుభాశీస్సులు తెలిపారు. తదుపరి సుందరకాండ ప్రవచనం కొనసాగింది. బ్రహ్మశ్రీ , గుడ్లదొన వెంకట సాయి ఆంజనేయ వరప్రసాద రావు, నేడు హనుమంతు లవారు లంకలో గల అశోకవనం లోకి ప్రవేశించి, అచ్చట శింసుపా వృక్షం కింద గల సీతమ్మ అమ్మ వారిని చూచుట, ఆసమయానికే రావణాసురుడు వచ్చి అమ్మ వారి సౌందర్యాన్ని వర్ణిస్తూ ఆమె కు ఒక మాసం గడువు ఇవ్వగా సీతామహాసాధ్వి పరుషంగా జవాబు ఇచ్చి గడ్డి పోచ మంత్రించి రావణుని ముందు వేయగా అది మండిపోవుట, పౌరుషం గా మాసంలోగా రాములవారు వచ్చి తనను రక్షించునని ఉద్ఘాటించుట, తదుపరి ఆంజనేయ స్వామి వారు సీతామాతను కలిసి రాముని అనతి మేరకు మీ జాడ కనుగొను నిమిత్తం వచ్చానని చెప్పి ఆమెకు నమ్మకం గలిగించు నిమిత్తం రాముని గుణగణాలు అందాలు వర్ణించు ఘట్టాలను విశ్లేషిస్తూ ప్రసంగించారు. మంత్ర శక్తి తో గడ్డి పోచ ను దగ్ధం చేసిన సీతమ్మ రాములవారి రాక తథ్యం అని నమ్మిన పతివ్రత సీతా సాధ్వి అనిచెప్పి రాములవారి ప్రత్యక్ష పాత్ర లేకపోవుట ఒక్క సుందరకాండ లోనే అదే దీని ప్రాశస్త్యం అంటూ విరామం ఇచ్చారుపొందూరు వేంకటేశ్వర ప్రసాద్ నిర్వహించిన ఈ నాటి కార్యక్ర మం లో భట్టారం సుబ్బు శ్రీనివాసులు, అన్నవరం సత్యనారాయణ ఆశ్రమాధి పతులను, ప్రవాచ కులని సత్కరిం చారు. చక్రాల ఆనంద కుమార్ స్వామి సమయానంద నాథ దూబగుంట ప్రభాకర్ రావు, శ్రీకాంత్ శర్మ, వెంపటి వేంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు.

సచివాలయ నిధులతో స్థానిక సమస్యల పరిష్కారం: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఒక్కో సచివాలయానికి కేటాయించిన 20 లక్షల రూపాయల నిధులతో స్థానికంగా ఉండే చిన్న సమస్యల పరిష్కారానికి ఎంతో అవకాశం కలిగిందని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. 23వ డివిజన్లో గురువారం సాయంత్రం జరిగిన గడపగడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడపగడపకు వెళుతూ ఉంటే స్థానికుల్లో ఆనందం కనిపిస్తోందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలపై సంతృప్తి కలగడమే అందుకు కారణమని అభిప్రాయపడ్డారు. రానున్న రెండు మూడు నెలల్లో అన్ని డివిజన్లను పర్యటించి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. సచివాలయ పరిధిలో నిధులు విడుదల చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సచివాలయ నిధులతో పాటు ఎంపీ నిధులను కూడా కేటాయించి స్థానిక రోడ్లను పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, కార్పొరేటర్లు మూలే విజయ భాస్కర్ రెడ్డి, మొయిళ్ళ గౌరీ తోపాటు వైసీపీ నేతలు పాతపాటి పుల్లారెడ్డి, యనమల మల్లికార్జునరెడ్డి, మస్తాన్ రెడ్డి, మొయిళ్ళ సురేష్ రెడ్డి, సుబ్బారెడ్డి, పెంచల్ రెడ్డి, వంశీ, కోటేశ్వర్ రెడ్డి, హరిబాబు యాదవ్, పాలకీర్తి రవి, జడ్పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి తోపాటు వైసీపీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గడపగడపకు కార్యక్రమంలో మహిళలు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.

మానవత్వాన్ని చాటుకున్న మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. బద్దిపూడి హైమావతి , దేవరకొండ వెంగల రావు ఏ.ఎస్. పేట మండలం, గుడిపాడు సచివాలయం లో వాలంటీర్స్ గా పని చేస్తూ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నేరుగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తగిన సహాయం చేస్తాం అని మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయానికి కృషి చేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 10 లక్షల రూపాయల ఆర్థిక సాయపు చెక్కులను ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల రూపాయలు చొప్పు న రెండు కుటుంబాలకు ఆత్మకూరు నియోజకవర్గం, బ్రాహ్మణపల్లి లో మేకపాటి విక్రమ్ రెడ్డి ఇంటి వద్దనే అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. మేకపాటి విక్రమ్ రెడ్డి చేసిన సహాయానికి అతనిని ఆ కుటుంబ సభ్యులు గ్రామస్తులందరూ ఎంతోగానో అభినందిం చారు. చేజెర్ల మండలం, యనమదల గ్రామస్తులు అయిన ఎ తిరుపతి రెడ్డి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 10 లక్షల రూపాయలు అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన మొత్తం 20 లక్షల రూపాయల చెక్కులను ఆయా కుటుంబాలకు అందజేసి వారికి అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన నేదురుమల్లి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన లో వెలసిన పెనుశిలస్వామి బ్రహ్మోత్సవాలు 3వ రోజు సందర్భంగా పెనుశిలలక్ష్మీ నరసింహా స్వామిని తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, రాపూరు మండల స్థానికులు సుదీర్ఘ రాజకీయ పాపకన్ను కుటుంబీకులు మాజీ ఎఎంసి చైర్మన్ పాపకన్ను మధు సూధన్ రెడ్డి, కిషోర్ రెడ్డి లను ఆలయ మర్యాదలతో ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి జనార్ధ న రెడ్డి స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేశారు. ప్రధాన అర్చకులు, వేద పండితులు, అర్చకులు, ఆలయ సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు అందించారు. ఏర్పాట్లను, అక్కడికి వచ్చిన భక్తు లకు ఏర్పాట్లు ఏ విధంగా ఉన్నాయని భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ ఇంచార్జీ డి. ఎల్.నారాయణరెడ్డి, మండల నాయకులు దుగ్గిరెడ్డినరసింహారెడ్డి నెల్లూరు శివ కుమార్ రెడ్డి, కుప్పల లీలామెహన్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ మాదమాల పిచ్చి రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుశిలలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ఎంపి

బంగారు హనుమంత సేవలో తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచల కోనలో వెలసిన పెను శిలలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు తిరుపతి ఎంపి గురుమూర్తి పెనుశిలలక్ష్మీ నరసిం హస్వామిని, ఆదిమహాలక్ష్మిని, క్షేత్రపాల కుడైన ఆంజనేయ స్వామిని దర్శించు కున్నారు. ఆలయ చైర్మన్ తిరుపాల్ రెడ్డి, ఆలయ ఏసి , కార్యనిర్వహణ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి ఆలయ మర్యాద లతో ప్రధాన అర్చకులు, వేద పండితులు, అర్చకుల వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం స్వామిని కోన లోని అలంకారం మండపం లో వివిధ రకాల పుష్పా లతో శోభాయమానంగా అలంకరించిన బంగారు హనుమంతు వాహనం పై కొలువు దీర్చిన వాహనాన్ని ఎంపి గురుమూర్తి మోశారు.

సేవ చేస్తున్న వారి కుటుంబాలకు జగనన్న అండ

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ వాలం టీర్లు గా సేవలందిస్తున్న వారి కుటుంబాలకు సైతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అండగా నిలుస్తారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మర్రిపాడు మండలం బ్రహ్మణపల్లిలోని వారి నివాసంలో ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్ పేట మండలం గుడిపాడు సచివాలయం పరిధిలో ఇటీవల మృతి చెందిన ఇద్దరు వాలంటీర్ల కుటుంబాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ద్వారా మంజూరైన రూ. 10 లక్షలు నగదు చెక్కులను (ఒక్కో కుటుంబానికి రూ.5లక్షలు) నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డితో కలసి వారికి అందచేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామస్థాయిలో పాలన సాగించేందుకు ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థలో వాలంటీర్లు కీలక భూమిక పోషిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారని, అలాంటి వారి కుటుంబాలను ఆదుకునేందుకు సైతం ముఖ్యమంత్రి చొరవ చూపుతున్నారని అన్నారు. గత నెల 12వ తేది గుడిపాడు సచివాలయం పరిధిలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన వాలంటీర్లు బి హైమావతి, డీ వెంగళరావు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచే యాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారని, వాలంటీర్ల ఒక్కో కుటుంబానికి ఆర్థికంగా ఆదుకునేందుకు రూ.5లక్షల వంతున మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆ సంక్షేమ ఫలాలను అందిస్తున్న వాలంటీర్ల పట్ల కూడా బాధ్యత తీసుకుంటున్నారని, ఇలాంటి సంక్షేమ ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

చేజర్ల మండలం యనమదాల గ్రామానికి చెందిన అక్కెం తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోవడంతో వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.10 లక్షల చెక్ ను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అంద చేశారు. రాష్ట్రంలో వైద్యం కోసం అనేక నూతన సంస్కరణలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూడా ప్రజలను ఆదుకుంటున్నారని పేర్కొన్నారు.

ఉన్నత స్థాయికి చేరాలంటే మంచి విద్యే మార్గం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రతి ఒక్కరూ ఉన్నతస్థాయికి చేరాలంటే మంచి విద్యతోనే సాధ్యమవుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధి కోసం అనేక పథకాలను రూపొందించి కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవ సభ గురువారం నిర్వహించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు 21వ మందికి వివిధ సంస్థలు నిర్వహించిన క్యాంపస్ ఎంపికలో ఉద్యోగ అవకాశాలు దక్కాయి. వారికి నియామక పత్రాలను ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి చేతులు మీదుగా అందించారు. ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే మంచి సంస్థల్లో మంచి జీతాలతో ఉద్యోగాలు లభించడం అదృష్ట మన్నారు. తొలి జీతం అందుకున్న శుభదినం మరిచిపోలేని అనుభూతిని కలిగి స్తుందన్నారు. ఇలాంటి అనుభూతి తాను పొందానని గుర్తు చేసుకున్నారు. సొంత కాళ్లపై నిలబడి వేలాది రూపాయల జీతం అందుకొనే అవకాశం కళాశాలల్లో క్యాంపస్ ఎంపికల ద్వారా పలు ప్రైవేట్ కంపెనీలు కల్పిస్తున్నాయని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలలో 3500 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కాయన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని ప్రస్తుతం భారతీయుల శక్తి సామర్థ్యాలను, తెలివి తేటలను పలు దేశాలు గుర్తించి పెద్ద కంపెనీల్లో మన దేశం వారికి అత్యున్నత స్థానాలు కల్పించిన విషయాన్ని ఆయన

వివరించారు. ప్రపంచంలోనే భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశంగా నిలిచిందని అదే క్రమంలో దేశంలో యువత (35 ఏళ్లలోపు) 65 శాతం ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయన్నారు. భవిష్యత్లో ఉద్యోగాల్లో విపరీతమైన కాంపిటీషన్ ఏర్పడనుందని దాన్ని గుర్తెరిగి విద్యార్థి దశ నుంచి ప్రావీణ్యం పెంచుకోవాలన్నారు. ఎంజీఆర్ఫొండేషన్ ద్వారా ఇప్పటికే మూడు మార్లు ఉద్యోగ మేళా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ పత్రాలను అందజేశారు.

అర్జీలు నిర్ణీత గడువులోపు పరిష్కరించాలి

అధికారులకు కలెక్టర్ హెచ్చరిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్పందనలో వస్తున్న అర్జీలు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ప్రజా సమస్యలకు సంబంధించి వచ్చే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావృతం (రీ ఓపెన్) అయితే సహించేది లేదని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను హెచ్చరించారు. స్పందన లో వచ్చే అర్జీల పరిష్కారంపై జిల్లా, మండల స్థాయి అధికారు లతో ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారు లు సంతృప్తి చెందే విధంగా సమస్యలు పరిష్కారం చేయాలని సూచించారు. స్పందనలో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరిం చడంతో పాటు సంతృప్తికరమైన పరిష్కారం చూపించాలని ఆయన అన్నారు. కొంతమంది కింది స్థాయి అధికారులు సక్రమంగా పరిష్కరిం చ కుండా పరిష్కారం అయినట్లుగా ఎండార్సుమెంట్ చేస్తున్నారని అలాంటివి సహించేది లేదన్నారు. స్పందన సమస్యల పరిష్కారంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులే పూర్తి బాధ్యత వహించాలని కలెక్టర్ అన్నారు. పిటీషన్ల పరిష్కారం పై ఎన్నిసార్లు సూచనలు సలహాలు ఇచ్చినా అధికారుల్లో మార్పు రావడం లేదన్నారు. స్పందన అర్జీల పరిష్కారంలో ఎవరు నిర్లక్ష్యం వహించినా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గతవారం కంటే ఈ వారం రీ ఓపెన్ కేసులు పెరిగాయని అందువల్ల జిల్లా అధికారులు అందరూ జాగ్రత్తగా ఉండి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

రెవెన్యూ, పౌర సరఫ రా లు, పంచాయితీ రాజ్, మున్సిపల్, పోలీస్ శాఖలకు సంబంధించి పిటీషన్లు వస్తున్నందున ఆ శాఖల అధికారులు పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నందున అధికారులందరూ స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్ఓ వెంకట నారాయణ మ్మ, డిఆర్డిఎపిడి సాంబశివా రెడ్డి, వివిధ శాఖల అధికారులు తిక్కన మీటింగ్ హాల్ నుండి విసిలో పాల్గొన్నారు.

నూతన నుడా భవనం పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గం గాంధీ నగర్ లో నిర్మాణంలో ఉన్న నూతన నుడా భవనాన్ని నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్, వైస్ చైర్మన్ బాపిరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా జరుగు తుందా? లేదా? అని ఆరాతీశారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

పందుల నియంత్రణ పై ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర-ముత్తుకూరు:ముత్తుకూరు పం చా యతీలో పందులను నివారించేందుకు ప్రత్యేక సమావేశం గురువారం జరిగింది. కొందరు పందుల పెంపకం దారులు తమ పందులను పెంచుకునేందుకు అవకాశం కల్పించాలంటూ అధికారులను కోరడంతో పంచాయతీ ఎంపీడీవో ప్రత్యూష సమావేశం ఏర్పాటు చేసింది. స్థానిక పంచాయతీ కార్యా లయం వద్ద జరిగిన ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పందుల ను విచ్చలవిడిగా గ్రామంలో వదిలి వేయడం వల్ల అనేక వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వాటిని పెంచుకునేందుకు అనుమతి ఇవ్వడం కుదరదని సమావేశం తీర్మానించింది. అయితే పది రోజుల్లోగా పందులన్నింటిని పట్టుకొని ప్రత్యేకమైన షెడ్లలో వాటిని పెంచుకునేందుకు అధికారులు అనుమతించారు. అయితే అది కూడా ఆరు నెలలు మాత్రమేనని తదుపరి ఏ ఒక్క పంది గ్రామంలో తిరిగిన వెంటనే వాటిని పంచాయతీ పట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలించే అవకాశం ఉంటుందని సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూతు లక్ష్మీ,, వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, వాలంటీర్లు, గ్రామస్తులు, సచివాలయ కార్యదర్శి చక్రం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య సేవలు

విశాలాంధ్ర- వరికుంటపాడు: వరి కుంట పాడు మండలంలోని పెద్దిరెడ్డి పల్లి గ్రామంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో సంజీ వని ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 129 మంది గ్రామస్తులు వివిధ ఆరోగ్య సమస్యలతో వైద్య పరీక్షలు నిర్వహిం చ గా అందులో 87 మంది కి పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో పలు రకాల రక్త పరీక్షలు, ఈసీజీ మొదలగు పలు వైద్య సేవలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల సూర్యనారాయణ, నాదెండ్ల రాజా, పెంద్యాల సూర్యనారాయణ, కోట ఆనంద్ శర్మ, సంధి రెడ్డి మాలకొండయ్య, కోట ఆనంద్ శర్మ , వందల మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి..

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: విశ్వ బ్రాహ్మ ణుల సం క్షేమా నికి కృషి చేస్తామని రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలి పారు. మనుబోలు విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు గురువారం మంత్రి క్యాంప్ ఆఫీస్ లో కలిసి వివిధ సమస్యలపై వినతి పత్రం అంద జేశారు. మనుబోలులో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి స్థలస్త కావాలని కోరారు. కాగితా లపూరులో శ్మశానం ఆక్రమణకు గురి అవు తుందని సర్వే చేసి హద్దు చూపించి, ఆక్ర మణల చెరనుండి విడిపిం చాలన్నారు. ఆయన స్పందిం చారు. వెంటనే తహశీల్దార్ లక్ష్మీనారాయణ తో మాట్లాడి హద్దులు చూపిం చాలని ఆదేశించారు. మనుబోలు లో ఆలయ నిర్మాణా నికి స్థలం కేటాయిస్తామన్నారు. త్వరలోనే శ్మశానాన్ని ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షు లు జగదీష్ బాబు, అధ్యక్షుడు ఆలూరు రాము, ఆచారి నాయకు డు మునికృష్ణయ్య, శ్రీహరి, కిషోర్, దినేష్ ఉన్నారు.

ఘనంగా టిప్పు సుల్తాన్ వర్ధంతి

విశాలాంధ్ర -ఉదయగిరి: భారతదేశం మొదటి స్వాతంత్ర సమర యోధులు షాహిద్ సుల్తాన్ 224 వ వర్ధంతి ఘనంగా జరిగింది. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మండల ఆవాస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాస్ కమిటీ అధ్యక్షులు షేక్ నాయబ్ మాట్లాడుతూ నక్కల 100 సంవత్సరాలు బతకడం కన్నా పులిలా ఒక్క రోజు బతికితే చాలు అనే నినాదంతో ఆయన ప్రజలకు జనరంజకంగా పరిపాలన అందజే శారన్నారు. 1779 మే 4న బ్రిటిష్ వారితో నిరోచితంగా పోరాడి టిప్పు సుల్తాన్ అసువులు బాసారని తెలిపారు ఆయన మైసూర్ రాజుగా అనేక సంస్కరణలతో ప్రచారంజకంగా పరిపాలించారని, అన్ని గ్రంథాలపై పరిజ్ఞానం పెంచుకున్న టిప్పు 15 నుంచి తండ్రి హైదరాలితో కలిసి అనేక యుద్ధాలు పాల్గొన్నారన్నారు. బ్రిటిష్ తో జరిగిన యుద్ధంలో మొట్ట మొదటిసారిగా రాకెట్లను ఉపయోగించిన రాజుగా స్వర్ణ అక్షరా లతో చరిత్ర లిఖించారన్నారు. అప్పటికే మైసూర్ ప్రాంతంలో అనే క దురాచారాలు అరికట్టారన్నారు. టిప్పు సుల్తాన్ యుద్ధంలో మరణిం చిన తర్వాత భారతదేశం మొత్తం తమకు హస్తగతమైందని బ్రిటిషర్లు ప్రకటించు కున్నారని, మొదట టిప్పు సుల్తాన్ చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఎం నాయకులు ఫరీద్దీన్ భాష, తిరుపతి పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలి మృతి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ఉపాధి హామీ కూలీ మృతి చెంది న సంఘటన మండలంలోని న ల దలపూరు గ్రా మంలో చోటు చేసుకుంది. ఏపీ ఓ సమీర్ బాషా కథనం మేరకు గురువారం నలదలపూరు గ్రామంలో కుంచాల కొండమ్మ (జాబ్ కార్డు నెంబర్. 10013) ఉపాధి పనికి వెళ్లి తిరిగి వస్తూ చనిపోయినట్లు తెలిపారు. విషయం తెలుసు కున్న ఎంపిడిఓ రఫిక్ అహ్మద్ నలదలపూరు గ్రామానికి వెళ్లి సదరు కుంటుంబ సభ్యు లను పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందేలా చూస్తామని తెలిపారు. ఎపిపిడిఓ రఫిక్ అహ్మద్ తో పాటు ఏపీఓ సమీర్ బాషా, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామస్తులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రారాజుపై యోగ నరసింహుని వైభోగం

విశాలాంధ్ర-రాపూరు: నెల్లూరు జిల్లా లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెంచల కోనలో శ్రీపెనుశిల లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా వైభవంగా సాగుతున్నాయి. నేడు శ్రీవారి జన్మ దినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వ హించారు. శ్రీ పెనుశీల లక్ష్మి నరసింహస్వామి, ఆదిలక్ష్మిదేవి, ఆంజనేయ స్వామి ఆలయాలకు పూలంగిసేవ నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన సింహ వాహ నంపై శ్రీవారి ఉత్సవ విగ్రహాలను ఉంచి స్వామిని శాంత రూపంలో ఉన్న యోగ నరసింహ స్వామిగా అలంకరించారు. స్వామి వారికి వివిధ రకాల పుష్పాలు ఆభరణా లతో శోభాయ మానంగా అలంకరించి మేళతాళాలు వేద మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కోనలోని నాలుగు తీరుమాడ విధుల్లో క్షేత్రోత్సవం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ఇఓ కోవూరు జనార్దన్ రెడ్డి, ఆలయ అర్చకులు, టీటీడీ వేద పండితులు ఉన్నారు.

వలస పాలకులను ఎదురు తిరిగిన పులి టిప్పు సుల్తాన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మత సామరస్యానికి, ఐక్యతకు ఎంతో త్యాగం చేసిన వ్యక్తి టిప్పు సుల్తాన్ అని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ పేర్కొన్నారు. టిప్పు పేరు వింటేనే గడగడలాడిన ఈస్ట్ ఇండి యా కంపెనీ బ్రిటిషర్లకు ముచ్చెమ టలు పట్టించిన ధీరోదా త్తుడు రాకెట్ల ప్రయోగానికి అంకురార్పణ చేసిన సృజనశీలి నిఖార్సయిన లౌకికవాది టిప్పుసుల్తాన్ 224వ వర్ధంతి ఈ రోజు నగరంలో ని బాలాజీ నగర్ టాక్సీ స్టాండ్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ 16 ఏళ్ల నూనూగు మీసాల ప్రాయంలోనే అశ్విక దళానికి సారథ్యం వహించిన ధీశాలి టిప్పు. శాస్త్రసాంకేతిక రంగాలపై పరిజ్ఞానంతో తొలిసారి రాకెట్ల రూపకల్పన, ప్రయోగం చేసిన సృజనశీలి. ఆయన శ్రీరంగపట్నంలో బ్రిటిషర్లతో నాలుగోసారి జరిగిన యుద్ధంలో నేలకొరిగి నేటికి 224 ఏళ్లు అయిందనన్నారు. టిప్పుసుల్తాన్ త్యాగాలు మరువరాదని అన్నారు. టిప్పు సుల్తాన్ పరిపాలన కాలంలో దేశ ప్రజలను ఉద్దేశించి ఎన్నో త్యాగాలు తన రాజ్యంలో పరిపాలన విధానాలను క్లుప్తంగా ప్రజలకు వివరించి చెప్పిన నాయకుడు టిప్పు సుల్తాన్ పరిపాలనలో వ్యతిరేకిస్తే 'నేను నా స్వర్గాన్నీ, నా జీవితాన్నీ, నా సంతోషాన్నీ కోల్పోవచ్చు. ప్రజల సంతోషం లోనే నా సంతోషం. నా ప్రజల సంక్షేమం లోనే నా సంక్షేమం ఇమిడి ఉంది. నాకిష్టమైందల్లా మంచి దని నేను భావించను. నా ప్రజలకు ఏది ఇష్టమో దాన్ని నా అభీష్టంగా భావిస్తాను...నా ప్రజలకు ఎవరు శత్రువులో వారు నాకూ శత్రువులు. నా ప్రజలతో ఎవరు కలహిస్తారో.. వారు నాతో యుద్ధం ప్రకటించినట్లే' అని ప్రకటించి చివరివరకు ఆ మాటను పాటించారని వారన్నారు. నేటి పరిస్థితుల్లో మనకు పరిపాలించే నాయకత్వం వీటికి భిన్నంగా ఉందన్నారు. ఆవాజ్ నగర కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య దేశంగా ఉంటే ఒకపక్క మతోన్మాద శక్తులు ఈ దేశాన్ని హిందూ దేశంగా మార్చాలని హిందూ ముస్లింల ఐక్యతను దెబ్బ కొట్టే విధంగా మతోన్మాద పార్టీ చరిత్ర పుస్తకాలలో ముస్లింల పోరాట చరిత్రను తొలగిం చటం బాధాకరమన్నారు. వీటన్నిటిపై పోరాటం చేయడానికి అందరం ఐక్యమై పోరా టాలు చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు షేక్ ఫయాజ్ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రవూఫ్, షేక్ షఫి, ఉస్మాన్ పాల్గొన్నారు.

వేసవి ఫుట్‌బాల్ క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర - బిట్రగుంట: స్పోర్ట్స్ జిల్లా క్రీడాపాదికార సంస్థ ఆదేశాల మేరకు బిఎంఆర్‌ట్రస్ట్ సహకారంతో బిఎఫ్ఎ ఆధ్వర్యంలో గురువారం ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడా మైదానంలో ఫుట్బాల్ వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభం అయింది. ముఖ్య అతిథిగా తిప్ప ఎస్ఐ ఆదిలక్ష్మి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఎస్ఐ మాట్లాడుతు స్పోర్ట్స్ అధారిటీ ఆదేశాలతో నిర్వహించే సమ్మర్ కోచింగ్ క్యాంప్ గత కొన్నేళ్లుగా బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ సహకరించడం బాల క్రీడాకారులను ప్రోత్సహించటం అభినందనీయం అన్నారు. ఇలాంటి చక్కటి శిబిరాలను బాల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గెలుపు ఓటములతో పని లేకుండా స్ఫూర్తిని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు ఎస్ఏ నవీద్ స్థానిక ఎంపీటీసీ ఏకే సుందరజ్, మైనార్టీ నాయకులు సమీఉల్లా పాల్గొన్నారు. శిక్షకులు దీపు ఏ పవన్ పందు ఫాయాజ్ పాల్గొన్నారు.

సచివాలయ నిధులతో స్థానిక సమస్యల పరిష్కారం: ఎంపీ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: ఒక్కో సచివాలయానికి కేటాయించిన 20 లక్షల రూపాయల నిధులతో స్థానికంగా ఉండే చిన్న సమస్యల పరిష్కారానికి ఎంతో అవకాశం కలిగిందని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. 23వ డివిజన్లో గురువారం సాయంత్రం జరిగిన గడపగడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడపగడపకు వెళుతూ ఉంటే స్థానికుల్లో ఆనందం కనిపిస్తోందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలపై సంతృప్తి కలగడమే అందుకు కారణమని అభిప్రాయపడ్డారు. రానున్న రెండు మూడు నెలల్లో అన్ని డివిజన్లను పర్యటించి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. సచివాలయ పరిధిలో నిధులు విడుదల చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సచివాలయ నిధులతో పాటు ఎంపీ నిధులను కూడా కేటాయించి స్థానిక రోడ్లను పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, కార్పొరేటర్లు మూలే విజయ భాస్కర్ రెడ్డి, మొయిళ్ళ గౌరీ తోపాటు వైసీపీ నేతలు పాతపాటి పుల్లారెడ్డి, యనమల మల్లికార్జునరెడ్డి, మస్తాన్ రెడ్డి, మొయిళ్ళ సురేష్ రెడ్డి, సుబ్బారెడ్డి, పెంచల్ రెడ్డి, వంశీ, కోటేశ్వర్ రెడ్డి, హరిబాబు యాదవ్, పాలకీర్తి రవి, జడ్పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి తోపాటు

వైసీపీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గడపగడపకు కార్యక్ర మంలో మహిళలు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.